క్లుప్తంగా

కౌన్సిలర్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆమె భర్త కొండా చిన్న వెంకటేశ్వర్లు, కుమారుడు మోక్షజ్ఞతో మాట్లాడి యుగలక్ష్మి మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.

అంగన్‌వాడీ సిబ్బందికి నియామక పత్రాలు



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

దుత్తలూరు: ఉదయగిరి ఐసీడీఎస్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో నూతనంగా నియామకమైన అంగన్‌వాడీ కార్యకర్త, హెల్పర్లకు శనివారం దుత్తలూరులోని క్యాంపు కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా నియమితులైన రాజగోపాల్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎంపీడీఓ సాయిప్రసాద్, సర్పంచ్ తిప్పిరిపోయిన వెంగయ్య, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

- కావలి డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ



పోలీసుల గౌరవ వందన స్వీకరిస్తున్న ఎస్పీ

కావలి: జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్‌ల్లో రోడ్డు ప్రమాదాలు నివారణకు ఫేస్ వాష్ కార్యక్రమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహణతో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వరరెడ్డి చెప్పారు. వార్షిక తనిఖీలో భాగంగా శనివారం కావలి సబ్ డివిజన్ కార్యాలయంలో తనిఖీలు చేశారు. ముందుగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, సబ్ డివిజన్ ఆఫీసు చుట్టూ పరిసరాలను పరిశీలించారు. మూడేళ్లుగా పెండింగ్ కేసుల క్రైమ్ రికార్డులను, గ్రేవ్ కేసుల స్థితిగతులను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు మున్సిపల్ శాఖ సమన్వయముతో పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు పార్క్ చేసేలా అవగాహన, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలి



డిజిటల్ క్లాస్ రూములు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, తదితరులు

- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు/చేజర్ల: విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని, అప్పుడే ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించుకోవచ్చునని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడీఎఫ్ ఆధ్వర్యంలో దాత గుండాల సూర్యనారాయణరెడ్డి ఆర్థిక సహకారంతో సీడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు, విశ్రాంత ఐఏఎస్ ఆర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, అనంతసాగరంలోని టీజీఎన్ ఉన్నత పాఠశాలలో చింతగుంట చెన్నారెడ్డి, రాజమ్మల కుమారుడు చింతగుంట సుబ్బారెడ్డి, అనిత సహకారంతో నిర్మించిన డిజిటల్ తరగతులను శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మకూరు ప్రాంతానికి చెందిన ఎందరో ఉన్నత పదవుల్లో ఆర్థికంగా స్థిరపడి ఉన్నారన్నారు. వారందరిని ఓ చోటుకు చేర్చే వేదిక ఏడీఎఫ్ అన్నారు. తొలి విడతగా ఐదు పాఠశాలల్లో రెండు డిజిటల్ తరగతుల చొప్పున ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంఈఓలు ఎస్కే నజీర్, చలపతి, హెచ్ఎం అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు మధుసూదన్ శాస్త్రి, విద్యార్థుల కమిటీ చైర్మన్ మల్లికార్జున, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకట రమణమ్మ, కమిషనర్ బి నాగేశ్వరరావు, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, అనంతసాగరం ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, సర్పంచ్ బి.శోభ, రాపూరు బాలకొండారెడ్డి, తహసీల్దార్ సుభాషిణి, ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శాప్ డైరెక్టర్ కాలువ నర్సింహులు, జేసీఎస్ కో ఆర్డినేటర్ ఏ అంకిరెడ్డి, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి బిజివేముల ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాణ్యం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆరోగ్యం ద్వారానే పేదరికం నిర్మూలన

- దేశంలో ఏ రాష్ట్రంలో సాధ్యం కాని వైద్య ప్రణాళిక
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



చెర్లోయడవల్లిలో జగనన్న ఆరోగ్య సురక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్: ప్రతి కుటుంబం ఆరోగ్యం ద్వారానే పేదరకం నిర్మూలన సాధ్యమవుతుందని, దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేని వైద్య ప్రణాళిక జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రానికి నాలుగున్నరేళ్ల క్రితం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని పథకాలు ప్రవేశ పెట్టి బహుముఖ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. మండలంలోని చెర్లోయడవల్లిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాల అమల్లో అద్భుతమైన ఫలితాలు సాధ్యమవుతున్నాయన్నారు. ఇటీవల జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి 90 లక్షల మంది లబ్ధిదారులకు రెవెన్యూ శాఖ ద్వారా ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందజేసి చరిత్ర సృష్టించారని, సీఎం మదిలో మెదిలిన మరో అద్భుతమైన ఆలోచన జగనన్న ఆరోగ్య సురక్ష అని కొనియాడారు. సచివాలయాల స్థాయిలో ప్రతి కుటుంబంలోని సభ్యుల ఆరోగ్య వివరాలను కొద్ది రోజుల వ్యవధిలోనే సేకరించి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వానికి సాధ్యపడలేదని, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ముఖ్యమంత్రిగా జగన్‌కే ఆ కీర్తి దక్కుతుందన్నారు. ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారపు వెంకట రమణమ్మ, వైస్ ఎంపీపీ సర్దార్, చెర్లోయడవల్లి, రావులకొల్లు, నాగులపాడు సర్పంచ్‌లు చేరెడ్డి ప్రభావతి, సోమవరపు వెంకట రమణారెడ్డి, రామిరెడ్డి ఉషారాణి, ఉప సర్పంచ్ చేరెడ్డి శ్యామల, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండా వెంకటేశ్వర్లు, చిరమన నరసింహారెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, సోమవరపు భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహసీల్దారు రాజేష్, వైద్యాధికారి డాక్టర్ అనూషా పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి భరోసా



జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నాయక్ తదితరులు

- కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఆనెమడుగులో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభంలో కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో చిన్న కుటుంబాలు చితికి పోతున్నాయన్నారు. అలాంటి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష చాలా మంచి కార్యక్రమం అని చెప్పారు. చాలా మందికి ఏ ఆరోగ్య సమస్యకు ఎవరి వద్దకు వెళ్లాలో తెలియదని, అలాంటి వారిని గుర్తించి, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం నుంచి అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వాస్పత్రి అంటే చాలా చులకన భావన ఉందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యాన్ని అనూహ్యంగా మెరుగు పరచడంతో ఆ భావనను తొలగించారని చెప్పారు. ఈ రోజు ప్రభుత్వాస్పత్రుల సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనల్లోంచి పుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష మరో అద్భుతమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువే చేసే వీలు ఏర్పడిందని చెప్పారు. క్యాంపుల్లో భాగంగా ఏడు రకాల వైద్య పరీక్షలు చేయడంతో పాటు 118 రకాల మందులను అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, క్షేత్రస్థాయిలో ఇవన్నీ పక్కాగా అమలయ్యేలా చూడాలని కోరారు. ఆరోగ్యశ్రీ పథకంపై పూర్తి అవగాహన కల్పించేలా ఇంటింటికీ వలంటీర్లు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి నయం అయ్యే వరకు తోడుంటారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు జంపాని రాఘవులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, నాయకులు పుచ్చలపల్లి రంగారెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు, సురేష్, గంగసగారి శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష



మాట్లాడుతున్న సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి రక్ష ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం మండలంలోని శకునాలపల్లి సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రధానంగా విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. కరోనా సమయంలో జగన్ సీఎంగా లేకపోయి ఉంటే కొన్ని లక్షల మంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చి ఉండేదన్నారు. కరోనాలో అండగా ఉండి ప్రజల్లో మనోధైర్యాన్ని నింపారన్నారు. ఎంపీడీఓ డీ ఈశ్వరమ్మ, డీటీ ఫాజిహా, ఈఓపీఆర్డీ మల్లికార్జున, వైద్యాధికారిణి శివకల్పన, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.ఓబుల్‌రెడ్డి, శకునాలపల్లి, దాసరపల్లి సర్పంచ్‌లు కె.వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌డీ గౌస్‌మొహిద్దీన్, ఎంపీటీసీ కె.విజయమ్మ, నేతలు కె.కృష్ణారెడ్డి, జి.శ్రీనివాసులరెడ్డి, కె.నరసింహారెడ్డి, ఎం.తిరుపతిరెడ్డి, డి.చెన్నయ్య పాల్గొన్నారు.

జిల్లాలో 32 చోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు



సంగం: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలిస్తున్న జేసీ కూర్మనాథ్



అనుమసముద్రంపేట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు



ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మాట్లాడుతున్న గంగవరపు శ్రీనివాసుల నాయుడు



బిట్రగుంట: ఏబీ కండ్రిగలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన

- జేసీ రోణంకి కూర్మనాథ్

సంగం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జిల్లాలో తొలి రోజు 32 సచివాలయాల పరిధిలో ప్రారంభమైనట్లు జేసీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. మండలంలోని అన్నారెడ్డిపాళెం జెడ్పీ హైస్కూల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఆయన పరిశీలించారు. క్యాంపులో ప్రజలు పొందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో చర్చించారు. జేసీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. తహసీల్దారు నాగరాజు, ఎంపీడీఓ గోపి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పులగం శంకర్‌రెడ్డి, నేతలు కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డి, ప్రసాద్ గౌడ్, ఈఓపీఆర్‌డి రమేష్ ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

చేజర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు శనివారం ప్రారంభించారు. మండలంలోని ఏటూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి అనూహ్య సంఖ్యలో టోకెన్లు తీసుకొన్న ప్రజలు హాజరయ్యారు. అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట ఉండడంతో ప్రజలు ఉత్సాహంగా వైద్య పరీక్షలు చేయించుకొన్నారు. ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ ఎస్కే కరిముల్లా, తహసీల్దార్ విజయ్, వైఎస్సార్‌సీపీ నాయకులు తేళ్ల శేఖర్ రెడ్డి, రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అనంతసాగరంలో

అనంతసాగరం మండలం రేవూరు జెడ్పీహెచ్ఎస్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అధికారులు ప్రజలకు, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా మహిళల కోసం గర్భకోశ నిపుణులు వైద్య పరీక్షలు చేశారు. షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, ఎంపీడీఓ మధుసూదన్‌రావు, జేసీఎస్ కో ఆర్డినేటర్ ఏ అంకిరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, ఉపసర్పంచ్ నాగార్జునరెడ్డి, సర్పంచ్ బుజ్జమ్మ పాల్గొన్నారు.

ఇర్లపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం ఇర్లపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నాయకులు, అధికారులు శనివారం ప్రారంభించారు. అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహా, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు తదితరులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యులతో ఆరోగ్య సేవలు అందిస్తారన్నారు. ఏపిలగుంట ఎంపీటీసీ హజరత్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు, ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్య భద్రత

బిట్రగుంట: పేదల ఆరోగ్య సంరక్షణతో పాటు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని ఎంపీపీ మేకల సుజాత అన్నారు. జక్కేపల్లిగూడూరు సచివాలయ పరిధిలోని ఏబీ కండ్రిగలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తనతో కలిసి ఎంపీపీ శనివారం ప్రారంభించారు. కోవూరుపల్లి పీహెచ్‌సీ వైద్యులతో పాటు నెల్లూరుకు చెందిన మరో ముగ్గురు వైద్యులు వైద్యసేవలు అందించారు. స్థానికంగానే ల్యాబ్ ఏర్పాటు చేసి వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్న 16 మందిని ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన వైద్యం కోసం సిఫారసు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపీడీఓ సుబ్బారావు, సర్పంచ్‌లు బత్తల శ్రీనివాసులు, ఉప్పాల మాచర్ల, వైఎస్సార్‌సీపీ నాయకులు కర్తం సురేందర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి ఆరోగ్యం ముఖ్యమంత్రి లక్ష్యం

అనుమసముద్రంపేట: ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వైద్యం అందిస్తున్నారని జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి అన్నారు. ఏఎస్‌పేట బిట్-2 సచివాలయం పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దారు రమణరావు, రాజవోలు సొసైటీ చైర్మన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సంధాని, మండల జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జిలానీబాషా, పఠాన్ ఖాదర్‌బాషా, అంబవరపు కోటిరెడ్డి, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతే జగనన్న ఆరోగ్య సురక్ష

అల్లూరు: ప్రజల ఆరోగ్య భద్రతకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ శశిరేఖ తెలిపారు. మండలంలోని ఇస్కపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో పలువురు డాక్టర్లు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీదేవి, డాక్టర్లు నవీన్, పాండు రంగనాథ్ సర్పంచ్ పాటి రంజిత్, నాయకులు బీద రమేష్, కోందూరు శ్రీను పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు అపూర్వ స్పందన

కలిగిరి: మండలంలోని క్రాకుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి అపూర్వ స్పందన కనిపించింది. కలిగిరి పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. స్పెషలిస్ట్ వైద్యులు లిఖిత, వెంకటసందీప్, కృష్ణసాయి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 530 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు దేవిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ గోగుల మంజుల, ఎంపీటీసీ దేవిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి, ఎంపీడీఓ ఆర్‌వీ కణాధర్‌రావు పాల్గొన్నారు.

జగనన్న ఆర్యోగ సురక్షకు విశేష స్పందన

కొండాపురం: మండలంలోని సాయిపేట పంచాయతీలో శనివారం జగనన్న ఆర్యోగ సురక్ష కార్యక్రమాన్ని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ బ్రహ్మయ్య ప్రారంభించారు. వైద్యులు వినీతారెడ్డి, లక్ష్మీ నారాయణమ్మ, రేవంత్, హర్షవర్ధన్ 570 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ ఎల్ చెన్నకేశవులు, వీఆర్వో ఏవీవీ ప్రసాద్, పలుశాఖల అధికారులు, పీహెచ్ఎన్ఓ పద్మావతి, ఆర్యోగ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యంగా అడుగులు

జలదంకి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల అన్నారు. శనివారం బ్రాహ్మణక్రాక సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కావలి ఆర్డీఓ శీనానాయక్ మాట్లాడుతూ వచ్చే నెల 30వ తేదీ వరకు నిపుణులైన వైద్యులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ శ్రీధర్‌బాబు, తహసీల్దార్ పద్మావతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఎంఈఓ శ్రీధర్, సర్పంచ్ ఇండ్ల సుధాకర్, పంచాయతీ కార్యదర్శి నీరజ, వైఎస్సార్‌సీపీ నాయకులు చేజర్ల హరిబాబురెడ్డి, వేలమూరి వెంకటేశ్వర్లురెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యసేవలకు ప్రభుత్వం పెద్దపీట

వరికుంటపాడు: ప్రజారోగ్య సేవలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ మారుమూల గ్రామాల్లో ప్రజల ముంగిటకు వైద్య సేవలు అందిస్తుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అండ్రా బాల గురవారెడ్డి అన్నారు. మండలంలోని గణేశ్వరపురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చేవూరి శ్రీదేవి, తహసీల్దార్ మల్లికార్జున, సీడీపీఓ పచ్చవ లావణ్య, సూపర్‌వైజర్ తేజస్విని, వైద్యులు ఆయేషా, కరీష్మా, వెంకటరత్నం, కావ్య, కోటేశ్వరరావు, జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, సర్పంచ్ వడ్లపల్లి తిరుపతయ్య, నేతలు కామేపల్లి వెంకటరత్నం, గంగవరపు పుల్లయ్యానాయుడు, టి.కొండారెడ్డిపల్లి సర్పంచ్ ఏనుగు వెంకటేశ్వర్‌రెడ్డి, పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా డైరెక్టర్ బీవీ నారాయణరెడ్డి, ఆర్.మధు, డి.చెన్నారాయుడు పాల్గొన్నారు.

బుక్కాపురంలో..

వింజమూరు (ఉదయగిరి): మండలంలో బుక్కాపురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్యులు వివిధ పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, డ్వామా పీడీ వెంకటరావు, ఎంపీడీఓ రాజేష్‌బాబు, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష

సీతారామపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని సింగారెడ్డిపల్లిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని హెల్త్ చెకప్‌లు చేయించుకుని ప్రభుత్వం అందిస్తున్న మందులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బసిరెడ్డి కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాణెం రమణయ్య, జేసీఎస్ మండల అధ్యక్షుడు బాలినేని మాబయ్య, ఎంపీటీసీ తిరుపతయ్య, సర్పంచ్ దుగ్గం సంపూర్ణ, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, సచివాలయ కన్వీనర్‌లు ధనార్జున్, చంద్రమౌళి, సుధాకర్, సీతారామపురం వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్స్ పాల్గొన్నారు.



అల్లూరు: ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు



చేజర్ల మండలం ఏటూరులో..



కలిగిరి: క్రాకుటూరులో వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు



కొండాపురం: జగనన్న ఆరోగ్య సురక్షను పరిశీలిస్తున్న కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక



జలదంకి: రోగులకు మందులు అందజేస్తున్న అధికారులు




వరికుంటపాడు: మాట్లాడుతున్న బాలగురవారెడ్డి



సింగారెడ్డిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్షలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



చెర్లోయడవల్లిలో సచివాలయ భవనం ప్రారంభిస్తున్న ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్: మండలంలోని చెర్లోయడవల్లి సచివాలయం పరిధి చెర్లోయడవల్లి, నాగులపాడు, రావులకొల్లు గ్రామాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పలు ప్రభుత్వ భవనాలను ప్రారంభించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. చెర్లోయడవల్లిలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనం, రూ.17.67 లక్షలతో నిర్మించిన పాలసేకరణ భవనం, రూ.14 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. నాగులపాడులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, రావులకొల్లు ఎస్సీ, ఎస్టీ కాలనీలో రూ.8 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ కాలువలను కూడా ప్రారంభించారు. నాగులపాడు వద్ద ఆత్మకూరు చెరువుకు సాగునీరు అందించే బొగ్గేరు కాలువపై కీలకమైన వంతెన నిర్మాణానికి ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మీతో కలిసి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ వంతెన నిర్మాణం ద్వారా 500 ఎకరాలకుపైగా భూములు ఉన్న రైతులు రాకపోకలు సాగించేందుకు మార్గం సుగమం అవుతుంది. అనంతరం నాగులపాడు ఎంపీయూపీ పాఠశాలను పరిశీలించి విద్యార్థుల బోధనా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లిష్ పాఠ్యాంశాల బోధనలో ఉపాధ్యాయుడు అల్లంపాడు సురేంద్ర రెడ్డి ప్రతిభను మెచ్చుకున్నారు. ఇంగ్లిష్‌లో పాఠశాల విద్యార్థులు పాఠ్య పుస్తకాలు చదివిన తీరును అభినందించి వారిని ప్రశంసించారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- కావలి ఆర్డీఓ శీనానాయక్

కలిగిరి: గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కావలి ఆర్డీఓ శీనానాయక్ తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ రీసర్వే అనంతరం పలువురు రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపారు. పొలాలకు వెళ్లే బాట, కందులవారిపాళెం బాట సమస్యలకు పరిష్కారం చూపారు. రీసర్వే సందర్భంగా కొంత మంది రైతులు తమ రికార్డుల్లో పొరపాట్లు జరిగాయని ఆర్డీఓ దృష్టికి తీసుకురాగా క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీరామకృష్ణ, వీఆర్వో నరేష్‌కు సూచించారు. అనంతరం సచివాలయంలో రైతులతో సమావేశమయ్యారు. పలువురు రైతులకు జగనన్న భూహక్కు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజల సానుభూతి కోసం టీడీపీ పాకులాట

- కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: స్కిల్ స్కాంలో దొరికిపోయి చంద్రబాబు జైలు పాలైతే దాని కప్పిపుచ్చుకునేందుకు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల సానుభూతి కోసం పాకులాడుతున్నారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కావలిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయంగా అనేక కుట్రలు, కుతంత్రాలు, వేధింపులకు గురైనా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధైర్యంగా ఎదుర్కొన్నారే తప్ప ఏ నాడు ప్రజల సానుభూతి కోసం పాకులాడ లేదన్నారు. జగనన్న నిత్యం చెబుతుంటారని, అన్యాయం చేస్తే దేవుడు సమయం వచ్చినప్పుడు శిక్ష వేస్తాడని, ఇప్పుడు చంద్రబాబు విషయంలోనూ అదే జరిగిందన్నారు. చంద్రబాబుపై చాలా కేసులు ఉన్నా ఇప్పటి వరకు స్టేలు తెచ్చుకుని నెట్టుకొచ్చారని చెప్పారు. ఇప్పుడు స్కిల్‌స్కామ్ కేసులో తప్పించుకోలేకపోయారన్నారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదన్నారు. ధర్నాలు, ఆందోళనలతో చట్టాల నుంచి తప్పించుకోలేరన్నారు. స్కిల్ స్కాం కేసులో నిందితుడిగా ఉన్న చంద్రబాబు పీఏ అమెరికా పారిపోగా, మరొకరు దుబాయ్ పారిపోయారని, మరొకరు మాయమయ్యారన్నారు. లోకేశ్ విషయానికొస్తే ఏ క్షణంలోనైనా తనను అరెస్ట్ చేస్తారనే భయంతో ఢిల్లీలో దాక్కున్నాడని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, పందిటి కామరాజు, షేక్ షాహుల్ హమీద్, పొనుగోటి అనురాధ, జనిగర్ల మహేంద్ర యాదవ్, బీద రమేష్, గంధం ప్రసన్నాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.